క్లుప్తంగా

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



నిజామాబాద్ సిటీ: ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్(పీఎంటీబీఎంబీఏ) మూడో విడత కార్యక్రమం కింద మహిళలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. బుధవారం జిల్లా టీబీ కేంద్రంలో జిల్లా వైద్యశాఖాధికారి సుదర్శనం మహిళలకు కిట్లను అందజేశారు.టీబీ బారిన పడ్డ బాధితులు న్యూట్రిషన్ కిట్లను జాగ్రత్తగా వాడుకోవాలని, టీబీ నుంచి విముక్తి పొందాలన్నారు.

ఉద్యోగుల సమస్యలపై చర్చ



సుభాష్‌నగర్: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని టీఎన్జీవోఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. అనంతరం వివిధ శాఖల ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. సమస్యల పట్ల మంత్రి సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎంప్లాయీస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ తెలిపారు.

సర్టిఫికెట్ల ప్రదానం



నిజామాబాద్ సిటీ: లోక్‌అదాలత్‌ను విజయవంతం చేసిన న్యాయవాదులు, పోలీసులకు బుధవారం న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా జడ్జి సునీత కుంచాల ప్రోత్సాహక సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ నెల 11న జిల్లా కోర్టులో జాతీయ లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారంలో పాలుపంచుకున్న జ్యుడీషియల్ ఉద్యోగులు, న్యాయవాదులు, పోలీసులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ..11న జరిగిన లోక్‌అదాలత్‌లో 6,500 కేసులను పరిష్కరించటం గొప్ప విషయమన్నారు. మొదటి అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్, జూనియర్ సివిల్ జడ్జిలు సౌందర్య, భవ్య, గిరిజా, ఏసీపీ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



ఇందల్వాయి: సిర్నాపల్లికి చెందిన కాంగ్రెస్ సభ్యురాలు బండారు లక్ష్మి ప్రమాదవశాత్తూ మృతి చెందడంతో సభ్యత్వ బీమాకు చెందిన రూ.2 లక్షల చెక్కును పీసీసీ కోశాధికారి, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి లక్ష్మి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని, బీఆర్ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో ఓడించి ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, రూరల్ ఇన్‌చార్జి భూపతిరెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్, ప్రధాన కార్యదర్శులు గడుగు గంగాధర్, నాగేష్ రెడ్డి, మొప్ప గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి పూజలు ప్రారంభం



సిరికొండ: మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి గ్రామాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పూజాకార్యక్రమాలను బుధవారం ప్రారంభించారు. పూజల్లో సర్పంచ్ రాజారెడ్డి, ఆలయక కమిటీ సభ్యులు గంగాధర్, సంతోష్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, తదితరులుపాల్గొన్నారు.

పెద్దవాల్గోట్‌లో కంటి వెలుగు శిబిరం



సిరికొండ: పెద్దవాల్గోట్‌లో కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ మాన్‌సింగ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కంటి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ గంగాదాసు, ఎంపీటీసీ గంగవ్వ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, గంగారెడ్డి, కిషన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జీవితం ఆదర్శనీయం



లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ..



తెయూలో సేవాలాల్ జయంతిలో పాల్గొన్న వీసీ రవీందర్, విద్యార్థులు

సాక్షినెట్‌వర్క్ :గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలో పలుచోట్ల సేవాలాల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగ్‌బండార్ సమర్పించారు. సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ ఆయన మార్గంలో నడవాలని వక్తలు సూచించారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. దుర్గామాత అనుగ్రహంతో జన్మించిన దైవసమానులు సేవాలాల్ మహరాజ్ అని అన్నారు. అందుకే బంజారాలు ఆయనను దుర్గామాతతో సమానంగా ఆలయంలో పూజిస్తున్నారని తెలిపారు.



నిజామాబాద్ సిటీ: కాంగ్రెస్ ఎస్టీసెల్ ఆధ్వర్యంలో..



మోపాల్ మండల కేంద్రం శివారులో..



మల్కాపూర్(ఎ)లో ..



డిచ్‌పల్లి : బంజారా సేవా సంఘం వద్ద..



సిరికొండలో ఊరేగింపు నిర్వహిస్తున్న బంజారాలు



వివేక్‌నగర్ తండాలో పూజలు చేస్తున్న గిరిజనులు

అన్ని వర్గాల సంక్షేమమే మోదీ లక్ష్యం



హరీష్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న అర్వింద్

సుభాష్‌నగర్: ప్రధాని నరేంద్ర మోదీ మతాలతో సంబంధం లేకుండా అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని ఎంపీ ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని గోనెరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత అంతిరెడ్డి హరీష్‌రెడ్డి ఆయన సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. కేసీఆర్ టోపీ పెట్టుకొని లక్షల మంది ముస్లింలకు ఓట్ల కోసం టోపి పెడుతున్నారని విమర్శించారు. డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇస్తానని 2014 ఎన్నికల్లో హామీలు ఇచ్చి విస్మరించారని, తరువాత జరిగిన ఎన్నికల్లో ఖాళీ స్థలం ఉన్నవారికి రూ.5 నుంచి 6 లక్షలు ఇస్తానని ప్రకటించారన్నారు. తీరా ఇప్పుడు రూ.3 లక్షలు అని ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయుష్మాన్ భారత్ ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ, కార్పొరేటర్లు లక్ష్మీనారాయణ, స్రవంతిరెడ్డి, పంచరెడ్డి లింగం ఉన్నారు.

‘దళితబంధు’లో ప్రాధాన్యం ఇవ్వాలి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సాయిచరణ్

సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి అమలు చేస్తున్న దళిత బంధులో గోసంగి కులస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని గోసంగి సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెల సాయిచరణ్ కోరారు. ఆర్ అండ్‌బీ శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డిని వారు బుధవారం కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. మా వినతి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గోసంగి సంఘం క్యాలెండర్‌ను మంత్రితో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యక్షుడు సురేష్, కోశాధికారి ధర్మపురి, తదితరులు పాల్గొన్నారు.

ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: తెలంగాణ మేరు ఫెడరేషన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో కేంద్ర మాజీ మంత్రి, టీఎస్‌ఐడీసీ చైర్మన్ వేణుగోపాలచారిని కలిశారు. మేరు టైలర్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఫెడరేషన్ సాధన కమిటీ అధ్యక్షులు లింబాద్రి అందజేశారు. దీనికి మాజీ మంత్రి స్పందిస్తూ ‘ఫెడరేషన్‘ అవసరాన్ని గుర్తించి బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశానికి చర్యలు తీసుకోవాలని సిఫారసు చేశారు. సీఎం కేసీఆర్‌కు ఫెడరేషన్ అవసరాన్ని నివేదిస్తానని, అతి త్వరలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని కలిపించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ

డిచ్‌పల్లి: బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ వి.గంగాధర్‌గౌడ్ అన్నారు. బుధవారం నర్సింగపూర్ (కొత్తపేట్)లో ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షల వ్యయంతో గ్రామం నుంచి శ్రీలక్ష్మీనర్సింహ స్వామి దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు, రూ.3 లక్షల వ్యయంతో భక్తుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. రూ.4.52లక్షలతో నిర్మించిన పల్లె ప్రకృతి వనాన్ని ప్రారంభించారు. కొత్తపేట్ సర్పంచ్ నల్లవెల్లి నర్సయ్య, కమలాపూర్ సర్పంచ్ గోపు నడిపి చిన్నన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వెంటే ఉంటా

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా



నిజామాబాద్‌నాగారం: ఎన్నికల సమయంలో కనిపించే నాయకుడిని కాదని, అనుక్షణం ప్రజల వెంటే ఉంటానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. బుధవారం నగరంలోని ఖిల్లా రోడ్ కింగ్స్ ప్యాలెస్‌లో ఎమ్మెల్యే చేతుల మీదుగా 200 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులతో పాటు నూతన వధూవరులకు బట్టల్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి , షాదీముబారక్ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో బీజేపీ సమావేశాలు



ఎల్లారెడ్డిపల్లిలో మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు కులాచారి దినేష్

ఇందల్వాయి: ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్, లోలం, ఎల్లారెడ్డిపల్లి, అన్నసాగర్, గౌరారం, నల్లవెల్లి, సిర్నాపల్లి, స్టేషన్ తండాలలో శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్‌లను బుధవారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కులాచారి దినేష్, పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న, అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డిలు కార్యకర్తలతో కలిసి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాయుడు రాజన్న, ఉపాధ్యక్షుడు చిన్ను, నాయకులు పాల్గొన్నారు .

గణిత వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ గణిత విభాగంలో ఈ నెల 22న నిర్వహించనున్న ఒక రోజు వర్క్‌షాప్‌ను గణిత విద్యార్థులు, అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని వీసీ రవీందర్ సూచించారు. బుధవారం తన ఛాంబర్ లో వర్క్‌షాప్ బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ.. జాతీయ గణిత దినోత్సవంలో భాగంగా విభాగాధిపతి సంపత్ కుమార్ పర్యవేక్షణలో ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ గోవర్ధన్, గిరిరాజ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డిలు వక్తలుగా ప్రసంగిస్తారని తెలిపారు.

నాణ్యమైన వైద్య సేవలందించాలి

ఆరోగ్య కేంద్రానికి వచ్చే విద్యార్థులు, సిబ్బందికి నాణ్యమైన వైద్య సేవలందించాలని వీసీ రవీందర్ సూచించారు. బుధవారం తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్‌లోని హెల్త్ సెంటర్‌ను వీసీ సందర్శించారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు.

జాతీయ స్థాయి పోటీలకు నల్లవెల్లి క్రీడాకారులు



కేరళ బయలుదేరుతున్న క్రీడాకారులు

ఇందల్వాయి: హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి సీనియర్స్ త్రోబాల్ జట్టు సెలెక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆరుగురు నల్లవెల్లి క్రీడాకారులు జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. ఎంపికైన వై.దిలీప్, డి.రాజేష్, బి.అరవింద్, కె.వివేకనంద. ఈ.రాజేశ్‌లు ఈ నెల 18, 19వ తేదీలలో కేరళలో జరిగే జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో పాల్గొనేందుకు బుధవారం బయలుదేరి వెళ్లారు. వీరిని డీసీఎంఎస్ చైర్మన్ సంబారు మోహన్, వైస్ ఎంపీపీ అంజయ్య, సర్పంచ్ విజయ లక్ష్మారెడ్డి అభినందించి.ప్రయాణ ఖర్చులకు సహాయమందించారు.

విద్యార్థినికి అభినందన



సన్నిధిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సంగీత

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన ధర్మారం(బి) సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థిని సన్నిధిని పాఠశాల ప్రిన్సిపాల్ బి.సంగీత బుధవారం అభినందించారు. ఈ నెల 16 నుంచి 20 వరకు మంచిర్యాల జిల్లాలో జరగబోయే జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో సన్నిధి పాల్గొంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ నీరజారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కిషన్, పీఈటీ జోత్స్న ప్రత్యేకంగా అభినందించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సిరికొండ: ముషీర్‌నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ మాన్‌సింగ్ బుధవారం ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డును నిర్మిస్తున్నారు.సర్పంచ్ సరోజదరి సింగ్, ఎంపీటీసీ సెవంత, బీఆర్ఎస్ నాయకులు దరిసింగ్, లస్కర్, పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం



అరుణ్ కుమార్

ఖలీల్‌వాడి: నగరంలో రాజీవ్‌నగర్‌కాలనీకి చెందిన జెల్ల అరుణ్ కుమార్(20) అనే యువకుడు అదృశ్యమయ్యాడు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో అరుణ్ ఇంటి నుంచి వెళ్లి ఇప్పటి వరకు తిరిగి రాలేదని తల్లి జెల్ల కరుణ బుధవారం టౌన్-3లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఎవరి సమాచారం తెలిస్తే 8712659839, 08462220350 నంబర్లకు ఫోన్ చేయాలని పోలీసులు కోరారు.

సమాచారం..

నేడు మహిళలకు చెస్ పోటీలు

నిజామాబాద్‌నాగారం: సీఎం కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని మహిళలకు చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తెన్న బుధవారం తెలిపారు. గురువారం(16న) ఉదయం 10 గంటలకు సుభాష్‌నగర్‌లోని ప్రభుత్వ స్విమ్మింగ్ పూల్ ఆవరణలో పోటీలు ఉంటాయన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,250	వెండి (కిలో)	70,300
22 క్యారెట్స్	53,700	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	18	30	క్యాప్సికం	30	50
బెండకాయ	50	80	గాజరుగడ్డ	20	40
బీరకాయ	50	60	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	30	50	దోసకాయ	20	40
బీర్నిసుకాయ	25	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	35	50	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	20	40
పాలకూర	10	20	బీట్‌రూట్	20	40
మెంతికూర	15	30	గోరు చిక్కుడు	30	50
కొత్తిమీర	12	25	చిక్కుడుకాయ	25	50
పుదీనా	20	40			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్-1- అమిగోస్,(తెలుగు)- 1.30,4.30 7.30,10.30
స్క్రీన్-2- అమిగోస్-(తెలుగు)-10.45
పఠాన్(హిందీ)-1.30, 4.30,10.30
నువ్వొస్తానంటే -నేనదంటానా...-7.25
స్క్రీన్-3- వాల్తేరు వీరయ్య -1.30,4.30
రైటర్ పద్మభూషణ్ -7.40,10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- అమిగోస్-(తెలుగు) -10.30 1.30,4.30,7.30,10.30
స్క్రీన్-2 - రైటర్ పద్మభూషణ్ -11.20,2.00 8.00,10.40
వాల్తేరు వీరయ్య-4.40
స్క్రీన్-3- నువ్వొస్తానంటే-నేనదంటానా-12.10
పఠాన్-(హిందీ)-3.30,6.45,10.00
స్క్రీన్-4- చెడ్డీ గ్యాంగ్-(తెలుగు)-1.40
నువ్వొస్తానంటే -నేనదంటానా-4.35
వసంత కోకిల -7.55
దిల్‌వాలే దుల్హానియా లేజాయింగే -(హిందీ)-10.20

దేవి	అమిగోస్
నటరాజ్	పఠాన్ (హిందీ)
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	దేశం కోసం
విజయ్	వారసుడు

గంగపుత్ర ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్‌నాగారం: వేల్పూర్‌లో గంగపుత్ర ఉద్యోగుల సంఘం జిల్లా క్యాలెండర్‌ను బుధవారం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తన నివాసంలో ఆవిష్కరించారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. గంగపుత్రుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను అందజేయడంతో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఉట్నూర్ సుభాష్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు రుక్తె లక్ష్మీనర్సయ్య, బాల్కొండ మండల విద్యాశాఖాధికారి బట్టు రాజేశ్వర్, మహిళా ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు



కిట్లతో రైతులు, శాస్త్రవేత్తలు

సిరికొండ: పసుపు సాగులో తగిన మెలకువలు పాటిస్తే నాణ్యమైన పంట దిగుబడులు సాధించవచ్చని కమ్మర్‌పల్లి పసుపు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త మహేందర్ తెలిపారు. న్యావనంది రైతువేదికలో కమ్మర్‌పల్లి పసుపు పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో పసుపు సాగు, విలువ జోడింపు అనే అంశాలపై రైతు సదస్సును నిర్వహించారు. నాబార్డు అధికారి నగేష్ మాట్లాడుతూ.. రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లో సభ్యులుగా చేరి విలువ జోడింపు కార్యక్రమాలు చేపట్టడం వల్లన అధిక లాభాలు పొందవచ్చన్నారు. పసుపులో వాడే సూక్ష్మ పోషకాల మిశ్రమం కిట్లను రైతులకు అందచేశారు.